# పౌలు కొరింథును చేరుట

## (Paul Arrives in Corinth)

### ఉపోద్ఘాతం

క్రొత్తనిబంధనలో పలు పత్రికలను చదవడానికి అపొస్తలుల కార్యములు అని పిలువబడుచున్న లూకా రచనను అభ్యాసం చేయడం ముందుగా అవసరమైయున్నది. అపొస్తలుల కార్యముల రచనా సందర్భంలో చాలా సారాంశం అర్థం చేసుకోబడుతుంది గనుక కొరింథీ పత్రికల యొక్క మన అధ్యయనానికి ఇది "తప్పనిసరి" (must do) **అయింది**. ఉదాహరణకు, మనం 2 కొరింథీ పత్రికను సరిగా చదవడానికి ముందు, పౌలు యొక్క మార్పుచెందే కార్యక్రమాల జాబితా మరియు కొరింథునకు అతడు చేసిన నమోదు కాబడని ప్రయాణాలు వర్గీకరణ చేయబడాలి. మనకోసం దేవుడు నమోదు చేసిన రెండు కొరింథీ పత్రికలను మనం చదువుచుండగా ఈ క్రింది సంగతులు మన మనస్సులలో తప్పక అతుకబడాలి. మరొక రెండు పత్రికలు నమోదు చేయబడ లేదు.

1. రెండవ మిషనరీ *(సువార్త)* ప్రయాణము. క్రీ.శ. 50-52. — అపొ. కార్య. 15:40-18:22

   **పౌలు కొరింథును దర్శించాడు - మొదటి పర్యటన.** — అపొ. కార్య. 18:1-18

2. మూడవ మిషనరీ *(సువార్త)* ప్రయాణము క్రీ.శ. 53-57 — అపొ. కార్య. 19:1-21:8

   - గత పత్రిక 1 కొరింథీ. 5:9
   - 1వ కొరింథీ పత్రిక (ఎఫెసు నుండి) 1 కొరింథీ. 16:8
   - కొరింథును దర్శించడానికున్న అసలైన ప్రణాళిక — 1 కొరింథీ. 4:19; 16:5

     **రెండవ పర్యటన** (అపొ. కార్య. లో నమోదు చేయబడలేదు) — 2 కొరింథీ. 2:1; 13:2
   - విచారమైన పత్రిక — 2 కొరింథీ.2:3-9;7:8-12
   - 2వ కొరింథీ పత్రిక (మాసిదోనియా నుండి) — 2 కొరింథీ. 2:13
   - కొరింథును దర్శించడానికి తిరిగి సూచించబడిన ప్రణాళిక — 2 కొరింథీ. 1:15
   - కొరింథును దర్శించడానికి మరొక సూచించబడిన ప్రణాళిక — 2 కొరింథీ. 13:1

     **మూడవ పర్యటన** (వాస్తవమైన పర్యటన అసలైన ప్రణాళిక ప్రకారం జరిగింది). — అపొ. కార్య. 20:2

### పాఠం

పౌలు పత్రికలన్నిటిని అధ్యయనం చేయడం కోసం చారిత్రాత్మక విశ్లేషణను ప్రారంభించడానికి, అపొ. కార్య.18:1-19లో కొరింథుకు పౌలు చేసిన మొదటి పర్యటనను గూర్చిన లూకా కథనము మంచి స్థలమైయున్నది. ఈ క్రింద కొన్ని ఆసక్తికరమైన సంగతులు ఉన్నాయి:

1. పౌలు కొరింథులో సువార్తను ప్రకటించుచుండగా అతని ఆర్థిక సహాయమునకు సంబంధించి, అకుల మరియు ప్రిస్కిల్లను గూర్చి లూకా చేసిన పరిచయం కొంత సమాచారాన్ని మనకు అందించింది. వారివలెనె అతడు కూడా గుడారములను కుట్టువాడు మరియు వారివలెనె అతడు సువార్తను ప్రకటించు నిమిత్తం పనిచేయడానికి భయపడనివాడు (1 కొరింథీ. 9:17, 18; అపొ. కార్య. 18:26). పౌలు ఎఫెసు నుండి 1వ కొరింథీ పత్రికను వ్రాసిన సమయంలో ఈ దంపతులు అతనితో పాటు ఉన్నారు. యేసు సంఘం యొక్క ఆత్మీయ భవనంలో ఆయనకు సహకరించడానికి, భౌతిక సంఘ భవనం కట్టుట కొరకు వారు ఎదురు చూడలేదు. ఎఫెసులో సంఘమంతా కూడుకోవడానికి వారు తమ స్వంత యింటిని ఉపయోగించారు (1 కొరింథీ. 16:19). మరియు వారు రోమాకు తిరిగి వచ్చినప్పుడు వారు మరలా ఇలా చేసారు (రోమా 16:3-5). పౌలు యొక్క ఆర్థిక సహాయ విషయం కొరింథీ పత్రికలలో కొంత నాటకీయ పరిణామాలను ఉత్పత్తి చేసింది. ఆ నాటకీయ పరిణామాలను అనుసరించడం అనేది మన అభ్యాసానికి చాలా అవసరం. ఉదాహరణకు క్రింది వాటిని ఆలోచించండి:

   ఎ. "ఈ గడియ వరకు ఆకలి దప్పులు గలవారము, దిగంబరులము; పిడిగుద్దులు తినుచున్నాము; నిలువరమైన నివాసము లేకయున్నాము" (1 కొరింథీ. 4:11). మరికొన్ని ఇతర ప్రాముఖ్యమైన అంశాలను చెప్పడానికై ఈ పత్రికలలో తన ఆర్థిక ఇబ్బందులను గూర్చి పౌలు అతిశయోక్తిని ఉపయోగించాడు. అంటే, ఆర్థికముగా తన పేదిరకపు స్థితిని బాగా ఎక్కువ **చేసి** చెప్పియుండే**వాడు**.

   బి. "నన్ను విమర్శించువారికి నేనుచెప్పు సమాధానమిదే. తినుటకును త్రాగుటకును మాకు అధికారము లేదా?" (1 కొరింథీ. 9:3, 4). అపొస్తలుడుగా అతని హక్కులను గూర్చి విస్తారమైన సంభాషణలో ఇది పౌలు యొక్క ప్రారంభ ప్రశ్న. అపొస్తలునిగా అతని నియామకం అనేది ఈ పత్రికలను సరిగా అర్థం చేసుకోవడానికి ప్రాముఖ్యమైన కారకమైయున్నది. 1 కొరింథీ. 9:1-8లో అతడు తెలియజేసిన అలంకారిక ప్రశ్నల జాబితాను దయచేసి గమనించండి. ఈ సాహిత్యపరమైన సాధనాన్ని వాడటంలో అర్థమేమిటంటే గ్రహీతలు అప్పటికే జవాబులను తెలుసుకున్న వారని పౌలు తలంచాడు. ఈ విషయాల ద్వారా వారు స్వంతంగా ఆలోచించాలని పౌలు కోరాడు. ప్రకటించే మరియు బోధించే

ఒక అపొస్తలునిగా, అతడు ప్రయోజనాన్ని పొందకుండా ఉన్న వాటిపై అధికారాన్ని కలిగియున్నాడు.

సి. "మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక, నిష్కాపట్యము గలవారమును దేవునివలన నియమింపబడిన వారమునై యుండి, క్రీస్తునందు దేవుని యెదుట బోధించుచున్నాము" (2 కొరింథీ. 2:17). కొరింథీయులు పౌలుకు ఆర్థికంగా సహాయపడలేదనే వాస్తవాన్ని పౌలు ఉపయోగించిన తీరుపట్ల మనం ధ్యాస పెట్టాల్సిన అవసరమున్నది.

డి. పౌలు ఇలా వ్రాసింది డబ్బు కోసం కాదు, "మిమ్మును హెచ్చింపవలెనని మీకు దేవుని సువార్తను ఉచితముగా ప్రకటించుచు నన్నునేను తగ్గించుకొని నందున పాపము చేసితినా? మీకు పరిచర్య చేయుటకై నేనితర సంఘముల వలన జీతము పుచ్చుకొని, వారి ధనము దొంగిలినవాడనైతిని. మరియు నేను మీ యొద్దనున్నప్పుడు నాకక్కర కలిగియుండగా నేనెవని మీదను భారము మోపలేదు; మాసిదోనియ నుండి సహోదరులు వచ్చి నా అక్కర తీర్చిరి. ప్రతి విషయములోను నేను మీకు భారముగా ఉండకుండ జాగ్రత్తపడితిని, ఇక ముందుకును జాగ్రత్తపడుదును" (2 కొరింథీ. 11:7-9).

2. అపొ. కార్య. 18:1-4లో ఉన్న లూకా కథనం నుండి మనం సేకరించే మరొక అంతరార్థం ఏమిటంటే కొరింథులో పౌలు గడిపిన ఒకటిన్నర సంవత్సరాల కొరకై సూచించబడిన సమయ పట్టిక. క్లౌదియ క్రీ.శ. 41-54 వరకు రోమా చక్రవర్తిగా నుండెను. ఇతడు, అపొస్తలుడైన యాకోబును చంపిన హేరోదు అగ్రిప్పకు యూదయను అప్పగించాడు (అపొ. కార్య. 12:2). క్లౌదియ చక్రవర్తి యూదులను రోము నుండి వెళ్లగొట్టాడు. ఆ వెళ్లగొట్టబడిన వారిలో అకుల మరియు ప్రిస్కిల్ల అనేవారు ఉన్నారు. వారు కొరింథుకు రాకముందే క్రైస్తవులైయుండి యుండవచ్చు. డెల్ఫి శాసనము తెలిపిన దాని ప్రకారం క్లౌదియ చక్రవర్తి యొక్క 12వ సంవత్సరపు పరిపాలనలో గల్లియోను అకయకు అధిపతిగా నుండెను; కాబట్టి, తన అసలైన పర్యటన ప్రకారం క్రీ.శ. 50-52 వరకు కొరింథులో పౌలు ఉండెనని ముగించబడ వచ్చును. మనం ఎప్పుడైతే సమయాన్ని, స్థలాన్ని మరియు సంఘటనను కేంద్రీకరిస్తామో, అప్పుడు మనం పౌలు పత్రికలలోని నాటకీయ పరిణామాలను చక్కని రీతిలో చూడగలము. ఈ పత్రికలలో మనం నాటకీయతను కోల్పోతే, మరింత సందేశాన్ని కోల్పోతాము.

3. అపొస్తలుల కార్యములలోని లూకా కథనాలు పౌలు పత్రికను పొందిన గ్రహీతలను మనకు పరిచయం చేస్తాయి. మొదట యూదునికి తర్వాత అన్యునికి -అనే యేసు సువార్తీకరణ ప్రణాళికను పౌలు కొరింథులోను మరియు ఇతర స్థలాలలోను అనుసరించాడు (అపొ. కార్య. 1:8; రోమా 1:16). ఈ అతి చిన్న వృత్తాంతము నుండి మనం అర్థం చేసుకొనేది ఏమిటంటే -అన్యులైన గ్రీకుల చేత కొరింథులో ఉన్న సంఘ సభ్యత్వము ముందుగా అధిగమించబడింది. తిమోతి మరియు సీల అనువారు పౌలుతో తిరిగి చేరిన తర్వాత, అతడు కొరింథులో పూర్తి సమయం ప్రకటించాడు. బహుశ, వారు ఫిలిప్పీ సంఘం నుండి అతడికి కొంత ఆర్థికసహాయాన్ని తీసుకొని వచ్చియుండవచ్చు (ఫిలిప్పీ. 4:15, 16).

యూదులు దూషించినప్పుడు, పౌలు తనను తాను భరించుకుంటూ సమాజ మందిరము ప్రక్కనున్న తీతియు యూస్తు ఇంటిలో ఉంటూ అన్యులకు యేసుక్రీస్తును గూర్చి ప్రకటించడం ప్రారంభించాడు. బహుశ, పౌలు తన పత్రికలో పేర్కొన్నట్లు తాను బాప్తిస్మమిచ్చిన గాయియు అని పిలువబడిన వ్యక్తే తీతియు యూస్తు కావచ్చు (1 కొరింథీ. 1:14). సమాజ మందిర అధికారి క్రిస్పు మరియు తన యింటి వారందరూ నమ్మి కొరింథీయులనేక మందితో పాటు బాప్తిస్మం పొందారు. బలహీనతతోను, భయముతోను వణకుతోను కొరింథుకు వచ్చితినని పౌలు కొరింథీయులతో చెప్పాడు (1 కొరింథీ. 2:3). ఏథెన్సులో పరిస్థితులు బాగోలేనందున, గతంలో అతడు థెస్సలొనీక మరియు బెరయ ప్రాంతంలో ఉన్న యూదుల నుండి పారిపోవలసి వచ్చెను. యేసు పౌలును ప్రోత్సాహించాడు. ఈ పట్టణంలో తనకు అనేకమంది ఉన్నారని యూదులు ఏ హాని చేయరని యేసు పౌలుకు చెప్పెను -గనుక పౌలు పనిచేయడానికి వెళ్లాడు (అపొ.కార్య. 18:9, 10).

4. దయచేసి గమనించండి, కొరింథులో ఉన్న సంఘము యేసుక్రీస్తు ద్వారా దేవుని కొరకు కట్టబడింది (మత్తయి 16:18; 1 కొరింథీ. 3:9). క్రీస్తు అనే పునాదిని వేయడానికి పౌలు కొరింథుకు పంపబడ్డాడు (1 కొరింథీ. 3:10, 11). అతడు ఆ సంఘానికి నీరు పోయడం కోసం సమయాన్ని కేటాయించాడు, కాని అతడు దానిని ఎదుగునట్లు చేయలేకపోయాడు (1 కొరింథీ. 3:7). అతడు దేవునితో జతపనివాడు. దేవుడు దానిని ఎదుగునట్లు చేస్తాడు. సంఘమును కట్టడానికి ఉన్న ఉద్దేశమేమిటంటే -ఆ సంఘము కొరింథులో దేవుని ఆలయంగా పని చేయాలి (1 కొరింథీ 3:16). ఒక మతపరమైన సంస్థను గాని రోమన్ కథోలిక్ సంఘాన్ని గాని కట్టడానికి పౌలు కొరింథుకు పంపబడలేదు. ఇవన్నియు మనుష్య జ్ఞానం ప్రకారము కట్టబడ్డాయి. అయిననూ, దేవుని ఆలయంగా అర్హత పొందని సంఘాలకు, కొరింథీ సంఘంలోని కొంతమంది ప్రజలు విత్తనాలను విత్తడం ప్రారంభించారు (1 కొరింథీ. 1:12). ఇది అప్పుడు సమస్యగా ఉండెను. మరియు ఇప్పుడు కూడా సమస్యగా ఉన్నది. "క్రీస్తు సంఘము" అనే బోర్డును సంఘ భవనానికి తగిలించుకొని "బైబిలు మాట్లాడే చోట మాత్రమే మేము మాట్లాడతాము" అంటే అది ఏ మాత్రం విభజన సమస్యను పరిష్కరించదు. మన అభ్యాసంలో మనం నేర్చుకునేది ఇదే.

5. అపొస్తలుల కార్యముల వృత్తాంతములో యూదా నాయకుల మొండి పట్టుదలను గూర్చి లూకా మనకు కొంత అంతరార్థాన్ని ఇచ్చాడు. అలాంటి కొంత మంది యూదుల గుణాలపై మనం మరింత దగ్గరగా శ్రద్ధనిలిపి చూడాల్సిఉంది. వారు ఈర్ష్యగలవారును, దౌర్జన్యముచేయు ప్రజలైయున్నారు (అపొ. కార్య. 13:45; 14:19, 20). లూకా 11:37-53లో పరిసయ్యుల గుణములను యేసు మనకు గుర్తు చేసాడు. కొరింథులో ఉన్న సమాజ మందిరమును పౌలు విడిచిపెట్టినప్పటికిని, యూదులు ఇంకా విచారంగానే ఉన్నారు. వారు అతడ్ని న్యాయసభకు తీసుకెళ్లారు. గల్లియోను వారిని బయటికి త్రోసి వేసిన తర్వాత, వారు బహిరంగంగా సొస్తెనేసును మరియు క్రైస్తవునిగా మారిన సమాజమందిరపు మరొక అధికారిని కొట్టారు. 1వ కొరింథీ పత్రికకు సహాయ గ్రంథకర్త (co-author) గా సొస్తెనేసును పౌలు ఎందుకు పేర్కొన్నాడు అనే దానికి కొంత ఆలోచన నివ్వాలని కోరుతున్నాం. ఈ యూదా నాయకులు గనుక పౌలును న్యాయసభకు తీసుకొనివెళ్లి అతడు ఉండగానే యూదా క్రైస్తవులను కొట్టడానికి ఇష్టపడితే, పౌలు వెళ్లిపోయిన తర్వాత వారు సంఘాన్ని విడిచిపెడతారని మనం తలంచాల్సిన అవసరం లేదు. కొరింథీ పత్రికలను చదవడానికి గల సిద్ధపాటులో ఉన్న మన చారిత్రాత్మక విశ్లేషణను మనం కొనసాగించుచుండగా, మనం ఈ సంగతిని తరువాత పాఠములలో చూద్దాము. ఈ లోపుగా 2వ కొరింథీ పత్రికలో 11:12-15 వరకు ఉన్న లేఖన భాగంలో ప్రస్తావించబడిన "దొంగ అపొస్తలు"లైన వారిని గుర్తించటం ఎలాగో మనం ఆలోచనచేద్దాము.

ఒక పత్రిక బైబిలులో కనబడినా లేక మన మెయిల్ (ఉత్తరాల) బాక్సులో కనబడినా ఆ పత్రికను చదవడానికి మనం అన్వయించాల్సిన నాలుగు ప్రాథమిక సూత్రాలు ఉన్నాయి.

1. పత్రిక పొందిన చోట ఏమి జరుగుచుండెను? చారిత్రాత్మక విశ్లేషణ యొక్క ఉద్దేశం ఇదే. పౌలు వ్రాయడానికి గల ముఖ్యకారణము(ల)ను మనం కచ్చితముగా గుర్తించాలని కోరుతున్నాం. పలు కారణాలుండవచ్చు, కాని సాధారణంగా ఒక ముఖ్యకారణం ఉంటుంది. పత్రిక పొందిన చోట ఏం జరుగుతుందో మనం తప్పక అర్థం చేసుకోవాలి; అయిననూ, ఈ సందర్భంలో చాలా నాటకీయ పరిస్థితి గ్రంథకర్త మరియు గ్రహీతల మధ్య జరుగుతుంటుంది. పత్రికలన్నిటి ద్వారా ఈ నాటకీయ పరిణామాల ఉద్దేశమును పట్టుకొని దానితో మనం ముందుకు సాగాలి.

2. వారు గనుక ఒక సమస్యను కలిగియుంటే: "స్వభావ రీత్యా అది సిద్ధాంతపరమైనదా లేక ఆత్మీయ ఎదుగుదల విషయమైనదా?" అని మనం ప్రశ్నిస్తాం. తర్వాత సమస్యను పరిష్కరించడానికి గ్రంథకర్త ఏమి చెప్పాడు? అని మనం అడుగుతాం. "ఇక్కడ మరియు ఇప్పుడు" అనే దానికి మనం తీసుకువచ్చేదే అతని పరిష్కారం. బైబిలు వ్యాఖ్యాన సూత్రాలను అన్వయించడంలో ఇది వ్యాఖ్యానపరమైన కోణము (hermeneutical aspect). చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణ లనేవి "అప్పుడు మరియు అక్కడ" అనే దాని కోసమైయున్నవి -ఇది వివరణాత్మక మైన కోణము (exegetical aspect).

3. మంచి వ్యాఖ్యానకర్తలుగా ఉండటానికి మరొక సూత్రం ఏమిటంటే, గ్రంథకర్త యొక్క రచనా శైలిని అనుసరించడమే. పౌలు ఒక నైపుణ్యమైన శైలి గలవాడు (master stylist); అయిననూ, మనం 1వ మరియు 2వ సంగతులను బట్టి మంచి పనిని జరిగిస్తే మనం అతని "ఆలోచనా సరళి"ని అనుసరించడంలో ఏ సమస్యనూ కలిగియుండము.

4. అలాగే, యేసుక్రీస్తును గ్రహీతలు తమకు ప్రభువుగాను మరియు రక్షకునిగాను అంగీకరించి మార్పుచెందినప్పుడు, వారికేమి బోధింపబడిందో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. దేవుని రాజ్యములో ఉన్న మన జీవితమును గూర్చి ప్రతి సంఘసభ్యుడు మరియు మనం తప్పక తెలుసుకోవాల్సిన సంగతులను కొరింథీయులకు పౌలు బోధిస్తూ ఒకటిన్నర సంవత్సరాన్ని గడిపాడు. మానవుడ్ని దేవుడు సృజించిన విధానానికి దానినెలా అన్వయించాలో కూడా అతడు వారికి చెప్పాడు. అతడు తన పత్రికలో దాన్ని వివరించనట్లయితే, అతని గత బోధలో నుండి వారేమి తెలుసుకున్నారో దానిని మనం గ్రహించడం కచ్చితముగా అవసరమై యున్నది. చాలా సందర్భాలలో, అతడు మాట్లాడుచున్న దానిని గూర్చి వారికి తెలుసని అతడు తలుస్తాడు. వారికి తెలిసింది మనకు తెలియకపోతే, మనం సిద్ధాంతాన్ని పరిశోధన చేయాల్సిన అవసరమున్నది.

*దేవుని వలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము.* *1 కొరింథీ. 2:12, 13.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. కొరింథీ పత్రికలను చదివే నిమిత్తం అపొస్తలుల కార్యములను మనం ఎందుకు అభ్యసించాలి?
2. మన బైబిలు గ్రంథములో కనీసం మరొక రెండు కొరింథీ పత్రికలు లేవని తలంచునట్లు మనల్ని నడిపించేది ఏమిటి?
3. కొరింథుకు పౌలు చేసిన పర్యటనలలో లూకా వ్రాయని పర్యటనలు ఏవి?
4. అకుల మరియు ప్రిస్కిల్లలను లూకా పరిచయం చేసిన సందర్భం పౌలు వ్రాసిన కొరింథీ పత్రికల ప్రాముఖ్య కోణానికి ఎలా ద్వారం తెరిచింది?

5. నేటి క్రైస్తవ దంపతులకు అకుల మరియు ప్రిస్కిల్ల అనువారు ఎలా "మాదిరి గలవారై" యున్నారు?
6. పౌలు తన మొదటి పర్యటనలో కొరింథునందు సమయాన్ని గడపడానికి కీలకమైనదిగా మారింది ఏమిటి?
7. పౌలు, కొరింథులో దేవుని సువార్తను ప్రకటించుచుండగా తన భౌతిక అవసరతలను తీర్చుకోవడానికి అతడు ధనాన్ని ఎలా సమకూర్చుకున్నాడు?
8. పౌలు అనుకున్న స్థలాన్ని మార్చక ముందు యూదులతో అతడు పలికిన మాట ఏమిటి?
9. కొరింథులో ప్రభువు సంఘ సభ్యులైన కొంత మంది యూదుల పేర్లు ఏమిటి?
10. కొరింథులో పౌలు పాత్రను వివరించండి.
11. కొరింథులో యేసుక్రీస్తును అంగీకరించని యూదా నాయకులు సంఘానికి సమస్యగా ఉన్నారని మనం ఎందుకు సందేహపడుతున్నాము?
12. ఒక పత్రికను చదవడానికి ఉన్న నాలుగు సులభమైన సూత్రాలను సంక్షిప్తంగా పేర్కొనండి.